manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

83414 67971

సంపుటి : 03 , సంచిక : 01 ఆదివారం 02 - 08 - 2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,



రూ.200 తగ్గింది..

భారీగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర.. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలకు ఊరట లభించింది. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను రూ.200కు పైగా తగ్గిస్తున్నట్టు చమురు మార్కెటింగ్ సంస్థలు శనివారం ప్రకటించాయి.

ఇంటర్నెట్ డెస్క్: హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలకు ఊరట లభించింది. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను రూ.200కు పైగా తగ్గిస్తున్నట్టు చమురు మార్కెటింగ్ సంస్థలు శనివారం ప్రకటించాయి. ఇరాన్ యుద్ధం, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా వరుసగా ధరలు పెరిగిన సంగతి తెలిసిందే. ఆ ధరలను క్రమంగా తగ్గిస్తున్నారు (జశీఎఎవతీఎఱుశ్రీ ఝా+ జూతీఱఎవ ఎఙ్).ఇటీవలి కాలంలో ఇది వరుసగా రెండో తగ్గింపు కావడం విశేషం. జులైలో వాణిజ్య సిలింబర్ ధరలను రూ.183 తగ్గించిన సంగతి తెలిసిందే. ఈ రోజు (శనివారం) మరో రూ.202 రూపాయలను తగ్గించారు. దీంతో ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.202 తగ్గి రూ.2,728కు చేరింది. కోల్‌కతాలో రూ.209 తగ్గి రూ.2,872.50కి చేరింది (ఝా+ ఎఎశ్రీఱఅఎవతీ జూతీఱఎవ ౯శీఝుఎ).ముంబై, చెన్నై, హైదారాబాద్ సహా ఇతర ప్రధాన నగరాల్లో కూడా గణనీయంగా ధరలు తగ్గాయి. అయితే ఈ తగ్గింపు వాణిజ్య వినియోగ సిలిండర్లకే పరిమితం (ఝా+ తీఖ్‌వం ౫బస్త్రబర్ 2026). గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులూ చేయలేదు. దీంతో సాధారణ కుటుంబాలకు ఈసారి ఎలాంటి ఉపశమనం లభించలేదు.



ఆగస్టు 19 నుంచి అప్లికేషన్స్..

తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్: దరఖాస్తుల తేదీలు ఖరారు

తెలంగాణలో 7,437 పోలీస్ పోస్టుల భర్తీకి ప్రకటన

ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో 7,437 పోస్టుల భర్తీకి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ తేదీలను ప్రభుత్వం ఖరారు చేసింది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్-

అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తెస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

హైదరాబాద్, ఆగస్టు 1 తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం ఈరోజు(శనివారం) జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై

హైదరాబాద్ ప్రయాణికులకు శుభవార్త... త్వరలో మెట్రో రైలు, ఆర్టీసీకి ఒకే టికెట్!



భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి.. మూడో ప్రమాద హెచ్చరిక జారీ



నీటిమట్టం 55 అడుగులు దాటి ఉద్ధృతంగా ప్రవాహం

ఇసుక క్వారీలో చిక్కుకున్న 44 మందిని కాపాడిన అధికారులు

లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

'క్షమిస్తే కేసులూ ఎత్తేయండి'.. ప్రధాని మోదీకి దిప్కే సవాల్





విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటన

కేసులు కూడా ఎత్తేయాలని దిప్కే డిమాండ్

ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధానికి నేరుగా ప్రశ్న

విద్యార్థుల కేసులపై రాజకీయ వివాదం

తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పందించారు. క్షమాపణ మాటలకే పరిమితం కాకుండా, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని ఇన్‌స్టాగ్రామ్ వీడియో కింద వ్యాఖ్య చేశారు.గత వారం నుంచి వరుసగా ఇన్‌స్టాగ్రామ్ వీడియోల ద్వారా యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ, తాజాగా తనపై అసభ్య పదజాలం ఉపయోగించిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రకటించారు. "తిట్లతో సమస్యలు పరిష్కారం

భారీగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర..

హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలకు ఊరట లభించింది. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను రూ.200కు పైగా తగ్గిస్తున్నట్టు చమురు మార్కెటింగ్ సంస్థలు శనివారం ప్రకటించాయి.ఇంటర్నెట్ డెస్క్: హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలకు ఊరట లభించింది. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను రూ.200కు పైగా తగ్గిస్తున్నట్టు చమురు మార్కెటింగ్ సంస్థలు శనివారం ప్రకటించాయి. ఇరాన్ యుద్ధం, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా వరుసగా ధరలు పెరిగిన సంగతి తెలిసిందే. ఆ ధరలను క్రమంగా తగ్గిస్తున్నారు (జశీఎఎవతీఎఱుశ్రీ ౠ+ జూతీఱఎవ ఎబ్).ఇటీవలి కాలంలో ఇది వరుసగా రెండో తగ్గింపు కావడం విశేషం. జులైలో వాణిజ్య సిలింబర్ ధరలను రూ.183 తగ్గించిన సంగతి తెలిసిందే. ఈ రోజు (శనివారం) మరో రూ.202 రూపాయలను తగ్గించారు. దీంతో ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.202 తగ్గి రూ.2,728కు చేరింది. కోల్‌కతాలో రూ.209 తగ్గి రూ.2,872.50కి చేరింది (ౠ+ ఎఎశ్రీఱఅఎవతీ జూతీఱఎవ్ శీఝుఎ).ముంబై, చెన్నై, హైదారాబాద్ సహా ఇతర ప్రధాన నగరాల్లో కూడా గణనీయంగా ధరలు తగ్గాయి. అయితే ఈ తగ్గింపు వాణిజ్య వినియోగ సిలిండర్లకే పరిమితం (ౠ+ తీఖ్‌వం ూబస్త్రబర్ 2026). గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులూ చేయలేదు. దీంతో సాధారణ కుటుంబాలకు ఈసారి ఎలాంటి ఉపశమనం లభించలేదు.

తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్: దరఖాస్తుల తేదీలు ఖరారు

తెలంగాణలో 7,437 పోలీస్ పోస్టుల భర్తీకి ప్రకటన ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు పోలీస్, ఎస్పీఎఫ్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో ఖాళీల భర్తీ నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేసిన టీఎస్ఎల్‌పీఆర్‌బీ

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో 7,437 పోస్టుల భర్తీకి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ తేదీలను ప్రభుత్వం ఖరారు చేసింది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లోని ఖాళీలను ఈ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయనున్నారు.మొత్తం ఖాళీలలో అత్యధికంగా కానిస్టేబుల్, ఆ పైస్థాయి ఉద్యోగాలే ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. పోస్టుల వివరాలను పరిశీలిస్తే సివిల్ ఎస్సై-148, ఏఆర్ ఎస్సై-14, టీజీఎస్పీ ఏఆర్ ఎస్సై-12, ఎస్ఏఆర్ సీపీఎల్ ఎస్సై-03, ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్సై-23, సివిల్ కానిస్టేబుల్-3,697, ఏఆర్ కానిస్టేబుల్-1,052, ఎస్ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్-24, కానిస్టేబుల్ (డ్రైవర్) పీటీవో-20, కానిస్టేబుల్ (మెకానిక్) పీటీవో-07 చొప్పున ఖాళీలు ఉన్నాయి

హైదరాబాద్ ప్రయాణికులకు శుభవార్త... త్వరలో మెట్రో రైలు, ఆర్టీసీకి ఒకే టికెట్!

హైదరాబాద్‌లో మెట్రో, ఆర్టీసీకి ఉమ్మడి టికెట్ వ్యవస్థ ప్రతిపాదన పయాణికుల సౌకర్యం కోసం కామన్ మొబైల్ యాప్‌పై చర్చ

మెట్రోలో రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌ల జారీకి యోచన హైదరాబాద్ ప్రయాణికులకు ప్రజా రవాణాను మరింత సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఒకే టికెట్‌తో ప్రయాణించే వెసులుబాటును అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ అధ్యక్షతన నిన్న జరిగిన హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనపై చర్చించారు. పయాణికుల సౌకర్యార్థం మెట్రో, ఆర్టీసీ సేవలను అనుసంధానిస్తూ 'కామన్ మొబిలిటీ టికెటింగ్' (ఒకే టికెట్ విధానం) విధానాన్ని రూపొందించాలని సీఎస్ సంజయ్ జాజూ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం టీజీఎస్ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు జరపాలని, ప్రయాణికులందరికీ ఉపయోగపడేలా ఒక ఉమ్మడి మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.అంతేకాకుండా, మెట్రో ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా రోజువారీ, వారపు, నెలవారీ ట్రావెల్ పాస్‌లను ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలని కోరారు. మెట్రో నెట్‌వర్క్ విస్తరిస్తున్న నేపథ్యంలో, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు మెట్రో కోచ్‌ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెట్రో రెండో దశ (ఫేజ్-2)కు సంబంధించిన భూసేకరణ, ఇతర పనుల పురోగతిని కూడా సమీక్షించారు.

అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తెస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.హైదరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం ఈరోజు(శనివారం) జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ (ఎవశ్రీఱఅస్త్రుఱు వీఱఅఱర్‌వతీ్రాశీఅఱుఎ్రాతీఱఎష్ట్రుఱుతీ) అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు.వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

'క్షమిస్తే కేసులూ ఎత్తేయండి'.. ప్రధాని మోదీకి దిప్కే సవాల్

తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పందించారు. క్షమాపణ మాటలకే పరిమితం కాకుండా, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని ఇన్‌స్టాగ్రామ్ వీడియో కింద వ్యాఖ్య చేశారు.గత వారం నుంచి వరుసగా ఇన్‌స్టాగ్రామ్ వీడియోల ద్వారా యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ, తాజాగా తనపై అసభ్య పదజాలం ఉపయోగించిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రకటించారు. "తిట్లతో సమస్యలు పరిష్కారం కావు. కోర్టుల చుట్టూ తిప్పడం, వేధించడం వల్ల పరిస్థితి మారదు. దారి తప్పిన యువతకు సరైన మార్గం చూపాలి" అని పేర్కొన్నారు. ఇటీవల జంతర్‌మంతర్‌లో జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో తనపై, తన తల్లిపై కూడా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని చెప్పారు.దీనిపై స్పందించిన అభిజీత్ దిప్కే.. "వీడియోలో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా వెనక్కి తీసుకుంటారా?" అని ప్రశ్నించారు. అంతకుముందు పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధక చట్ట సవరణపై ప్రధాని చేసిన వీడియోను కూడా దిప్కే ఎద్దేవా చేశారు.కంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత విద్యార్థులపై నమోదైన కేసుల అంశం కొత్త రాజకీయ చర్చకు దారి తీసింది. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులను వేధిస్తున్నారని సీజేపీ ఆరోపిస్తోంది. అన్ని కేసులను ఉపసంహరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తోంది. మరోవైపు నేర చరిత్ర లేని విద్యార్థులు, మైనర్లను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

ఇదే సమయంలో ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన 15 ఏళ్ల బాలికపై నమోదైన జీరో ఎఫ్ఐఆర్ కూడా వివాదానికి కేంద్రంగా మారింది. అనంతరం ఆ బాలిక క్షమాపణ వీడియో విడుదల చేసింది. తన చుట్టూ ఉన్న వారి ప్రభావంతో అలా మాట్లాడానని, అది తన తొలి, చివరి తప్పు అని పేర్కొంది. అయినప్పటికీ ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవడాన్ని సీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అనుచిత భాషను సమర్థించడం లేదని, అయితే అలాంటి వ్యాఖ్యలకే క్రిమినల్ కేసులు నమోదు చేయడం భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పార్టీ నేతలు అంటున్నారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

భద్రాచలం వద్ద ఉగ్ర గోదావరి.. మూడో ప్రమాద హెచ్చరిక జారీ

నీటిమట్టం 55 అడుగులు దాటి ఉద్ధృతంగా ప్రవాహం ఇసుక క్వారీలో చిక్కుకున్న 44 మందిని కాపాడిన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

భద్రాచలం వద్ద గోదావరి నది మహోగ్ర రూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు పోటెత్తడంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శనివారం ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 55.1 అడుగులకు చేరడంతో అధికారులు మూడో, చివరి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గురువారం కేవలం 30 అడుగుల వద్ద ఉన్న నీటిమట్టం, కాళేశ్వరం నుంచి వస్తున్న వరద ప్రవాహంతో శుక్రవారం అర్ధరాత్రికి 53 అడుగులకు, శనివారం ఉదయానికి 55.1 అడుగుల ప్రమాదకర స్థాయికి చేరింది. పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్.. లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు సూచించారు.వరద ఉద్ధృతి కారణంగా పర్ణశాల వద్ద స్నానఘట్టాలు పూర్తిగా జలమయమయ్యాయి. సీతవాగు ఉద్ధృతికి సీతమ్మ నార చీరలు, దేవతామూర్తి పీఠంతో పాటు ఇనుప వంతెన కూడా మునిగిపోయాయి. దుమ్ముగూడెం-భద్రాచలం మధ్య శుక్రవారం సాయంత్రం నుంచే రాకపోకలు నిలిచిపోయాయి. తురుబాక ఆర్ అండ్ బీ రహదారిపై నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్లు కోతకు గురై ప్రమాదకరంగా మారాయి.చార్ల మండలం వీరాపురం శివారులోని ఇసుక క్వారీలో అకస్మాత్తుగా వరద రావడంతో 44 మంది లారీ డ్రైవర్లు, స్థానికులు చిక్కుకుపోయారు. అధికారులు వారిని సురక్షితంగా కాపాడారు. అయితే 30కి పైగా లారీలు అక్కడే నీటిలో చిక్కుకుపోయాయి. సహాయక చర్యల సమయంలో ఇద్దరు పోలీసు అధికారులు తెప్పపై నుంచి నీటిలో పడినా, ఈదుకుంటూ క్షేమంగా బయటపడ్డారు. అశ్వాపురం మండలంలో ఓ గర్భిణిని థర్మాకోల్ తెప్పపై సురక్షిత ప్రాంతానికి తరలించారు.మరోవైపు, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణలో రాబోయే ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి.. ఆదివాసుల డిమాండ్



న సి పి సి ఉట్నూర్ ఉత్తర్వులా ప్రకారం, మందమర్రి పట్టణ,శివార్ లో గల, ఇందు ఫంక్షన్ హల్ ప్రభుత్వం అధీనం లోకి తీసుకోవాలి అని, మందమర్రి పట్టణ,తహసీల్దార్ కి, ఆదివాసీ నాయకులు ,రాష్ట్ర అధ్యక్షులు గంజి రాజన్న. తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ,గంట సత్యం. జిల్లా నాయకుడు పాలమాకుల భీంసేన్, ఎం. అరుణ్ కుమార్, తుడుం దెబ్బ వైస్ ప్రసిడెంట్ ,పల్లె పృథ్వి రాజ్, మందమర్రి మండల్ అధ్యక్షులు ,సిద్దని రాజేష్,మందమర్రి మండల్ యువజన అధ్యక్షులు, గుండం రమణ, వినతిపత్రం తో పాటు ఉట్నూర్ కోర్టు అడర్ కాపీ నీ మందమర్రి తాసిల్దార్ కి,ఇవ్వడం జరిగి

గంజాయి సరఫరా అమ్మకానికి పాల్పడిన ఇద్దరు నిందితులకి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. రూ.10,000/- జరిమాన....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

కీలక తీర్పును వెలువరించిన 1వ అదనపు జిల్లా ఉ సెషన్స్ జడ్జి శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి.నిషేదిత గంజాయి పెంపకం, సరఫరా అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, గంజాయి సరఫరా అమ్మకానికి పాల్పడిన నిందితులు ూ1 బోదసు సతీష్ (20), ఒడ్డెలింగాపూర్ గ్రామం, ూ2 బెక్కం రేవంత్ (22), అంతర్గం గ్రామం కి చెందిన వ్యక్తుల పై రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో గౌరవ న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.కేసు వివరాలు: 31-10-2023 తేదీ సాయంత్రం 4.30 గంటల సమయంలో, రాయకల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం సమీపంలోని ఎస్సార్ఎస్పీ కాలువ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, జగిత్యాల వైపు నుంచి రాయకల్ వైపు వస్తున్న హోండా యాక్టివా (నంబర్: ూ-21-ఖ-6429) పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. అవాహనాన్ని ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా, నిందితులు పారిపోయేందుకు యత్నించారు. అయితే పోలీసులు వెంటాడి కొద్ది దూరంలో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు బోదసు సతీష్. బెక్కం రేవంత్ గుర్తించారు వారి వద్ద ఉన్న సంచులను పంచుల సమక్షంలో తనిఖీ చేయగా మొదటి నిందితుడి వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచిలో 1.050 కిలోల డ్రై గంజాయి, రెండో నిందితుడు వాహనం డిక్కీలో దాచిన మరో సంచిలో 510 గ్రాముల డ్రై గంజాయి లభ్యమైంది. విద్యుత్ తూకం యంత్రంతో గంజాయిని తూకం వేయగా మొత్తం 1.560 కిలోలు (1.56 కిలోలు) ఉన్నట్లు నిర్ధారించారు.మాదకద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం నిందితులు వద్ద ఉన్న గంజాయిని ,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసిన అప్పటి ఎస్.ఐ అజయ్, జగిత్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు.దర్యాప్తు సందర్భంగా సేకరించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, స్వాధీనం చేసిన వస్తువులు, ఫోరెన్సిక్ నివేదికలను. న్యాయస్థానంలో సమర్పించడంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం నేడు 1వ అదనపు జిల్లా ఉ సెషన్స్ జడ్జి నిందితులని దోషిగా నిర్ధారించి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.10,000/- జరిమానా విధించారు.

జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా అమ్మకాలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటోందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గంజాయి పెంపకం, రవాణా, నిల్వ, సరఫరా అమ్మకాల వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎన్ డి పి ఎస్. చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం పోలీస్ శాఖ సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణకు నిదర్శనమని తెలిపారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి జగిత్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ అజయ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ , సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు లను జిల్లాఎస్పీ. అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

కొత్తగూడెం జిఎంగా వెంకటరమణ పదవి భాద్యతల స్వీకరణ

:కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా సిహెచ్ వెంకటరమణ శనివారం పదవి భాద్యతలు తీసుకున్నారు.ఎస్ఓటూజి ఎం గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేక పూజ నిర్వహించి జీఎం సీటులో ఆశీనులయ్యారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ తిరుపతి,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, సిఎంఓఏఐ ఏరియా సెక్రటరీ ఉపేందర్,ఎస్టేట్ ఆఫీసర్ థౌర్యా,ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఘనంగా డాక్టర్ అంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

మెట్ పల్లి రూరల్ (మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 02:

మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యం లో అంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి రోగులకు పండ్ల పంపిణి చేశారు ఈ కార్యక్రమములు లో డాక్టర్. శివాని ఉపసర్పంచ్ లక్మ చిన్నయ్య కలిగిట రవి గంగారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు



ప్రమాదవశాత్తు మరణించిన మున్సిపల్ కార్మికునికి ఆర్థిక సహాయం

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 02:

మెట్ పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో లో కార్మికునిగా పనిచేస్తున్న కాంపెల్లి పోచయ్య 57 సంవత్సరాలు శనివారం రోజున ప్రమాదవశాత్తు కోనేరులో పడి మరణించడం జరిగింది వారి కుటుంబ పరిస్థితి చూసి మరణించిన పోచయ్య భార్య లక్ష్మి కి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అలాగే తోటి కార్మికులు మున్సిపల్ కార్మిక సంఘం తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ జవాన్ ముజీబ్, నరేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు లంక శ్రీకాంత్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, అనిల్, యు శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహేష్ విజయం

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 02 :

మెట్‌పల్లి: జగిత్యాల జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించగా మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏనుగుల మహేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎ. రాములు మహేష్‌ను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల్లో విజయం సాధించిన మహేష్‌కు తమ తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.





పెండింగ్ సాగునీటి పనులు పూర్తి చేస్తాం.

- గత ప్రభుత్వం సాగునీటి అవసరాలు పట్టించుకోలేదు.
- స్తంభంపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి.....

వెల్గటూర్,(మణి సాక్షి,) విలేకరి ఆగష్టు 02.

ధర్మపురి నియోజకవర్గం గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో రైతుల కు అవసరమైన సాగునీటి పనులను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ పెద్ద చెరువును రాష్ట్ర మంత్రి అడ్లూరిపరిశీలించారు. 2014లో తెలంగాణరాష్ట్రంఏర్పడిన తర్వాత ధర్మపురి నియోజక వర్గంలోనిరైతులఅవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యంచేశారని, నియోజకవర్గంలో కీలకమైన రోళ్ళవాగుప్రాజెక్టుఅంచనాలు పెంచి ప్రాజెక్టు పూర్తిచేయకుం డా వదిలేశారని పేర్కొన్నారు. అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పను లు కాగితాలకే పరిమితమైన ట్లు మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులుపూర్తిచేసి 2027 జనవరి 27 వరకు నీటిని ఎత్తి పోస్తామని మంత్రి తెలిపారు.
స్తంభంపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు స్థంభంపల్లి చెరువు మత్తడి మరమ్మత్తు,



తూములవెడల్పు మరమ్మతు కు రూ. 5 లక్షలకేటాయిస్తున్న ట్లు మంత్రి ప్రకటించారు. గొల్ల పల్లి మండలంలోని యశ్వంత రావుపేట చెరువు పూడికతీత పనులుపూర్తిచేస్తామనిమంత్రి తెలిపారు.మేడారం రిజర్వా యర్ నుండి ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బొమ్మరెడ్డిపల్లి కొత్తపల్లి వరకు కాల్వ పనులు పూర్తిచేస్తామని నియోజకవ ర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించడమేలక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం...

జగిత్యాల /ధర్మపురి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

ధర్మపురి మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 10 మంది లబ్ధిదారులకు సుమారు రూ.10 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.లి
చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02

: జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఆర్ ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి అర్హులైన 75 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 25,63,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందజేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని,గత ప్రభుత్వంలో సాధ్యం కాని నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రజా ప్రభుత్వంలో సాధ్యం చేసి నూతన రేషన్



కార్డులతో పాటు సన్న బియ్యాన్ని కూడా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరిని కలిసిన జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు..

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

తెలంగాణ హైకోర్టు ద్వారా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టు భవన సముదాయానికి అదనంగా ఫ్యామిలీ కోర్ట్ అదనపు మున్సిఫ్ కోర్టు మంజూరు అయ్యాయని వాటి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. నూతనంగా మంజూరైన కోర్టులు నిర్మాణమై అందుబాటులోకి వచ్చినట్లయితే జిల్లా ప్రజలకు త్వరితగతిన కేసులు పరిష్కారమయి కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని వివరించారు.ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఆర్థిక,న్యాయ శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ఎర్ర నర్సయ్య, మర్రిపెల్లి సత్యప్రకాశ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు న్యాయవాదులు ఇమ్మడి శ్రీనివాస్ గొంటి కిరీటి తదితరులు పాల్గొన్నారు.



మణి సాక్షి
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
MANISAKSHI
తెలుగు దినపత్రిక

ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యం దుర్వినియోగంపై రూ.87.89 కోట్లకు పైగా విలువైన అక్రమాల కేసులు నమోదు రూరల్ సీఐ....

జగిత్యాల (మణి సాక్షి) క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తక్కల్లపల్లి శివారులో ఉన్న మూడు రైస్ మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వ కస్టమ్స్ మిల్లింగ్ (సీఎంఆర్) కోసం అప్పగించిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి రూ.87.89 కోట్లకు పైగా నష్టం కలిగించిన ఘటనలకు సంబంధించి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జగిత్యాల రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. జిల్లా మేనేజర్, తెలంగాణ స్టేట్ గిడ్డంగులు ఉ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టాజూజ), జగిత్యాలకు చెందిన శ్రీ అర్రగోవుల జితేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం కస్టమ్స్ మిల్లింగ్ కోసం అప్పగించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమంగా దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు 1. ఎం/ఎస్ శ్రీ అభయాంజనేయ సాయి ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ లక్ష్మణ్, కొండ ప్రణీత్‌లు రబీ 2022-23, రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 17,355.490 మెట్రిక్ టన్నుల కొరతకు బాధ్యులుగా గుర్తించబడగా, దాని విలువ లిరూ.43,72,83,834/- లిగా నిర్ధారించబడినట్లు తెలిపారు.. 2. ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ బాలాజీ ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ ఉపేంద్ర, కొండ అరుణ రబీ 2022-23, రబీ 2024-25 రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 15,046.575 మెట్రిక్ టన్నుల కొరతకు బాధ్యులుగా గుర్తించబడగా, దాని విలువ రూ.38,68,24,297/-లిగా గుర్తించినట్లు పేర్కొన్నారు. 3. ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ యాజమాన్య భాగస్వాములు కొండ అరుణ, కొండ ఉపేంద్ర రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 1,984.720 మెట్రిక్ టన్నుల కొరత ఉన్నట్లు గుర్తించగా, దాని విలువ రూ.5,48,66,989/-లిగా నిర్ధారించబడినట్లు తెలిపారు.మూడు రైస్ మిల్లుల్లో కలిపి మొత్తం 34,386.785 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం కొరత ఉన్నట్లు గుర్తించబడగా, దాని మొత్తం అంచనా విలువ రూ.87,89,75,120/- గా నిర్ధారించబడినట్లు పోలీస్ వారు తెలిపారు.ఈ ఘటనలకు సంబంధించి సంబంధిత నిందితులపై చట్టంలోని వర్తించే సెక్షన్ల కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, ప్రజాధనం లేదా ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షించబోమని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగిత్యాల రూరల్ పోలీస్ స్పష్టం చేశారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు దోస్తుల దినోత్సవ వేడుకలు...

కోరుట్ల ఆర్ సి. ఇంచార్జ్ (మణి సాక్షి)న్యూస్

కోరుట్ల పట్టణ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వాసవి కళ్యాణ భవనంలో దోస్తుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు తిరుమల వసంత గంగాధర్ విచ్చేశారు ఈ సందర్భంగా వారిని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వేలుగూరి భాగ్య, సెక్రటరీ చిట్టిమల్లి గౌతమి, ఉపాధ్యక్షురాలు ముక్క మౌనిక, కోశాధికారి ఏనుగురి మాధవి , సభ్యులందరూ వారిని శాలువాతో సన్మానించి ముందస్తు దోస్తుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, నాయకులు బట్టు హరికృష్ణ, రవీందర్, చిట్టిమిల్ల రంజిత్ గుప్తా ,వాసవి వనిత క్లబ్ మహిళలు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మండలంలో రూ.74 లక్షలతో విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనులకు శ్రీకారం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.....

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

గొల్లపల్లి మండల కేంద్రంలో 11 కేవీ, 33 కేవీ విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలిసి పనులను ప్రారంభించి, వాటి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గొల్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుదల కోసం సుమారు రూ.74 లక్షలతో విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ.4 కోట్లను మంజూరు చేసిందని, అందులో గొల్లపల్లి మండలానికే దాదాపు రూ.2.3 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు



గోశాలఆధ్యాత్మిక క్షేత్రం లో గోపూజ భజన కార్యక్రమం.....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02:

జగిత్యాలపట్టణంలోని 09 వార్డ్ శాంతి నగర్ లో శ్రీ సుదర్శన గోశాల ఆధ్యాత్మిక క్షేత్రం లో
తేదీ 31-07-2026 శుక్రవారం రోజున సాయంకాలం గోపూజ భజన కార్యక్రమం నిర్వహించారు
వ్యవస్థాపకాచార్య శ్రీ మాన్ శ్రీ జగన్నాథం చక్రపాణి ఆచార్య స్వామి (భరద్వాజస)
సమస్త లోకానికి క్షేమం జరగాలని పాడి పంటలు విశేషంగ వృద్ధి చెందాలని కోరుకుంటు నిర్వహించారు
ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో దంపతులు మాతలు భక్తులు పాల్గొన్నారు
జక్కని రాజేశం ఉప్పుగండ్ల మనోహర్ రెడ్డి.ఉప్పుగండ్ల రాజగోపాల్ రెడ్డి.ముకుంద్ లాల్‌బొందుకూరి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు



విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరం :: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

పాఠశాల తరగతి గదుల తనిఖీలివిద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్.....

జగిత్యాల /రాయికల్: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగష్టు 01:

పాఠశాలలోని విద్యార్థులు ఉన్నత స్థాయి అభివృద్ధికి విద్య ఎంతో అవరమనీ తెలిపారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా/ లేదా అనే విషయాన్ని పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు.పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి ఆగష్టు 31 లోగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డి.ఈ.వో. కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల బ్రాంచికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బ్రాంచి మేనేజర్.శ్రీ మార్కండేయ డెవలఫమెంట్ ఎగ్జిక్యూటివ్ వేణుగోపాల్ రావు....

గిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు02:

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జగిత్యాల బ్రాంచికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బ్రాంచి మేనేజర్.శ్రీ మార్కండేయ డెవలఫమెంట్ ఎగ్జిక్యూటివ్ వేణుగోపాల్ రావులి ను హృదయపూర్వక స్వాగతం పలికిన
జగిత్యాల సహకార సంఘ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి. అనంతరం చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల కే డి సి సి. బ్యాంకు.బ్రాంచి పరిధిలో జగిత్యాల, కల్లెడ, సారంగాపూర్ సొసైటీలు వున్నాయి. బ్రాంచి మేనేజర్ డి ఈ కి సొసైటీల అభివృద్ధికి ఖాతాదారులకు మరింత కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సంఘాల కార్యదర్శులు గాజెంగి వేణు, జజ్జాలా శేఖర్, లైశెట్టి శివకుమార్, సిబ్బంది రాజేష్, నవీన్, అజయ్, నారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

